సూర్య నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి..
www.suryaa.com

EVENING EDITION
నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
గురువారం
25-09-2025
పేజీలు: 02



## ఇండిగో విమానానికి తప్పిన ప్రమాదం

దేశీయ విమానయాన సంస్థ ఇండిగోకు చెందిన విమానానికి హైదరాబాద్ శంషాబాద్ విమానాశ్రయంలో పెను ప్రమాదం తప్పింది. ఎయిర్‌పోర్టులో విమానం లాండ్ అవుతుండగా ఒక పక్షి దానికి తగిలింది. దీంతో అప్రమత్తమైన పైలట్ చాకచక్యంతో విమానాన్ని సురక్షితంగా కిందికి దించారు. ఆ సమయంలో విమానంలో 162 మంది ప్రయాణికులు ఉన్నారు. పక్ష తగలడంతో విమానానికి స్వల్ప నష్టం జరిగిందని ఎయిర్‌పోర్టు అధికారులు తెలిపారు. పైలట్ సమయస్ఫూర్తితో ప్రమాదం తప్పిందని వెల్లడించారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అవడంతో ప్రయాణికులతో పాటు ఎయిర్‌పోర్ట్ అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.


# ఓజీ మూవీ రివ్యూ




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి ఈ ఏడాది ఒక వైఫల్యం తర్వాత దాని ఎఫెక్ట్ ఏమాత్రం కూడా లేకుండా వచ్చిన మోస్ట్ అవైటెడ్ చిత్రమే "ఓజి". యువ దర్శకుడు సుజీత్ తెరకెక్కించిన ఈ సెన్సేషనల్ ప్రాజెక్ట్ పవన్ కళ్యాణ్ కెరీర్ లోనే భారీ హైప్ తో వచ్చింది. మరి ఆ హైప్ ని ఈ సినిమా మ్యాచ్ చేసిందా లేదా అనేది సమీక్షలో చూద్దాం రండి. 1993 సమయంలో ముంబై పోర్ట్ కి దాదా అయినటువంటి సత్య దాదా (ప్రకాష్ రాజ్) కి అండగా ఓజాస్ గంభీర (పవన్ కళ్యాణ్) అండగా ఉంటాడు. కానీ ఓ కారణం చేత గంభీర సత్య దాదా నుంచి దూరం కావాల్సి వస్తుంది. అక్కడ నుంచి ఆ పోర్ట్ పై చాలా మంది కన్ను పడుతుంది. గంభీర ఎందుకు సత్య దాదాకి దూరం అయ్యాడు? అసలు ఇద్దరికీ లింక్ ఎలా కుదిరింది? ఇంకోపక్క అర్జున్ (అర్జున్ దాస్) గంభీరని ఎందుకు చంపాలి అనుకుంటాడు. ఓమిగా పిలవబడే ఓంకార్ వర్ధమాన్ (ఇమ్రాన్ హష్మీ) తాలూకా ఆర్డియక్స్ కంటైనర్లు సత్య దాదా పోర్ట్ వచ్చాక ఏమయ్యాయి? ఈ మధ్యలో గంభీర కోల్పోయింది ఏంటి? అసలు ఈ గంభీర ఎవరు? అతని గతం ఏంటి అనేది తెలియాలి అంటే ఈ చిత్రాన్ని థియేటర్స్ లో చూడాల్సిందే. పవన్ కళ్యాణ్ నుంచి ఎంతో కాలంగా మిస్ అవుతున్న ఒక స్టైలిష్ గ్యాంగ్ స్టర్ తరహా ట్రీట్ కోసం చూస్తున్న వారికి ఓజి ఒక జంబో బిర్యానీ ప్యాక్ లాంటిది అని చెప్పవచ్చు. ఇలా కదా తాము తమ అభిమాన హీరోని చూడాలి అనుకుంటున్నాం అనే ఫ్యాన్స్ మదిలోని మాటకి సుజీత్ తన ప్రెజెంటేషన్ తో సమాధానం అందించాడు అని చెప్పాలి. ఒక పవర్ఫుల్ గ్యాంగ్ స్టర్ గా పవర్ స్టార్ తన మార్క్ స్వాగ్ అండ్ స్క్రీన్ ప్రెజెన్స్ తో డైనమిక్ గా స్క్రీన్ పై కనిపించారు. తనపై ప్రతీ సన్నివేశం మంచి పవర్ఫుల్ గా ఎంజాయ్ చేసే విధంగా ఉంటుంది. తన నటన కూడా వింటేజ్ పవర్ స్టార్ ని తలపిస్తే ఇక యాక్షన్ కోసం డెఫినెట్ గా చెప్పాల్సిందే. మార్షల్ ఆర్ట్స్ లో పవన్ కళ్యాణ్ కి ఉన్న నైపుణ్యత ఏపాటిదో తెలుగు ప్రేక్షకులకి చెప్పాల్సిన పని లేదు. ఇటీవల హరిహర వీరమల్లు సినిమాలో కూడా పవన్ సాలిడ్ యాక్షన్ ఎపిసోడ్స్ తో అదరగొట్టారు. ఇక ఇది అందుకు ఇంకా భిన్నం అయితే ఇందులోనీ పవర్ స్టార్ తన మ్యాజిక్ చూపించారని చెప్పాలి. ఒక సమురాయ్ గా అయితేనేం.. ఒక బ్రూటల్ గ్యాంగ్ స్టర్ లా అయితేనేం ఒక ఊచకోత తాను స్క్రీన్ పై చూపించారని చెప్పవచ్చు. పర్టిక్యులర్ గా తనపై డిజైన్ చేసిన ప్రతీ యాక్షన్ బ్లాక్ మంచి స్టైలిష్ గా ఫ్యాన్స్ ని ఆశ్చర్య పరిచేలా ఉన్నాయి. అలాగే ఓజాస్ కంప్లీట్ గా యాక్షన్ లో దిగాక సీన్స్ కూడా ఫాన్స్ కి ఫీస్ట్ ఇస్తాయి. ఇక తనతో పాటుగా నటించిన హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ ఒకింత ఆశ్చర్య పరుస్తుంది అని చెప్పవచ్చు. తన నటన అయితే ఏమి పవన్ కళ్యాణ్ తో కెమిస్ట్రీ కానీ ఇది వరకు చూసిన ప్రియాంకేనా అన్నట్టు అనిపిస్తుంది. ఇక వీరితో పాటుగా విలన్ గా ఇమ్రాన్ హష్మీకి సాలిడ్ సీన్స్ పడ్డాయి. తనకి సోలోగా మాత్రమే కాకుండా పవన్ కళ్యాణ్ తో కూడా మంచి పవర్ఫుల్ సన్నువేశాలు దక్కాయని చెప్పాలి. ఇక వీరితో పాటుగా అర్జున్ దాస్ కి మంచి రోల్ దక్కింది. తనకు చాలా ఇంపార్టెన్స్ ఇందులో కనిపించగా తనతో పాటుగా నటి శ్రేయ రెడ్డి కూడా సాలిడ్ రోల్ లో కనిపించి మెప్పిస్తుంది. ఇక నటుడు ప్రకాష్ రాజ్ సత్య దాదాగా ఎప్పటిలానే మంచి నటన కనబరిచారు. ఇంకా సెకండాఫ్ లో సాలిడ్ స్కోర్ తో సాగే సన్నివేశాలు మంచి హై ఇచ్చే యాక్షన్ బ్లాక్స్ ఆడియెన్స్ ని ఆకట్టుకుంటాయి. వీటితో పాటుగా సుజీత్ ఇచ్చిన తన సినిమాటిక్ యూనివర్స్ లింక్ సర్ప్రైజ్ కలిగిస్తుంది. ఇక మరో ఇంప్రెస్ చేసే అంశం ఇందులో కెమెరా వర్క్ అండ్ సంగీతం అని చెప్పాలి. ఈ రెండు పార్ట్స్ మాత్రం సినిమాలో చాలా బాగున్నాయి. ఈ పర్టిక్యులర్ సినిమా విషయంలో మొదటి నుంచీ చాలా మందికి ఒక క్లారిటీ అయితే ఉంది. ఆల్రెడీ అందరికీ తెలిసిన ఒక గ్యాంగ్ స్టర్ బ్యాక్ డ్రాప్ అందులో హీరోకి ఓ ఫ్లాష్ బ్యాక్ ఈ టెంప్లేట్ ని అంతా ఫిక్స్ అయ్యారు. అలా ఊహించిన రీతిలోనే ఇందులో ప్లాట్ కూడా కనిపిస్తుంది. సో మరీ కొత్తదనం కోరుకునేవారు డిజప్పాయింట్ అవుతారు. అలాగే పవన్ కి ఒక పవర్ఫుల్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ తప్పితే మిగతా అంశాలు మాత్రం చాలా రొటీన్ గా కనిపించాయి అని చెప్పక తప్పదు. ఒక రొటీన్ రివెంజ్ యాక్షన్ ఫ్లిక్ లో యకూజాలు, సమురాయ్ పాయింట్ తప్పితే ఇంకో అంశం పెద్దగా ఎగ్జైట్ చేయదు. ఇక వీటితో పాటుగా సినిమాలో వావ్ అనిపించే సాలిడ్ ట్విస్ట్ లు టర్నింగ్ లు లాంటివి కూడా కనిపించవు. బలమైన ఘర్షణ, ఇంకా ఏదో మిస్సవుతుంది, ఏదో మిస్సవుతుంది అన్న ఫీల్ లోనే సినిమా కొనసాగుతుంది. ఈ సినిమాలో నిర్మాణ విలువలు మాత్రం సాలిడ్ గా ఉన్నాయి. మొదటి నుంచీ మేకర్స్ భారీ మొత్తంలో ఈ సినిమాకి ఖర్చు చేసినట్టు టాక్ ఉంది. అందుకు తగ్గట్టుగానే ప్రతీ ఫ్రేమ్ ని ఎంతో రిచ్ గా తీర్చిదిద్దారని చెప్పాలి. ఇక రవి కె చంద్రన్, మనోజ్ పరమహంసల సినిమాటోగ్రఫీ వర్క్ కూడా పీక్ లెవెల్లో ఉంది. సాలిడ్ విజువల్స్ ని తాము ప్రెజెంట్ చేశారు. థమన్..

ఈ మ్యాన్ కోసం ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. తను గట్టి డ్యూటీనే చేసాడు సినిమాకి ముఖ్యంగా సెకండాఫ్ లో థమన్ మ్యాజిక్ బాగా ప్లస్ అయ్యింది. నవీన్ నూలి ఎడిటింగ్ లో కథనాన్ని కొంచెం గ్రిప్పింగ్ గా మార్చింది. ఇక దర్శకుడు సుజీత్ విషయానికి వస్తే.. తను పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కి కావాల్సిన సాలిడ్ ఎలిమెంట్స్ బాగా డిజైన్ చేసుకున్నాడు. ఫ్యాన్స్ కి కావాల్సిన ఒక ఫ్యాన్ బాయ్ ఫీస్ట్ అందించే క్రమంలో కథనం పరంగా మాత్రం ఇంకా స్ట్రాంగ్ గా ప్లాన్ చేసుకోవాల్సింది. తన సినిమాటిక్ యూనివర్స్ కి కూడా లింక్ లు లాంటివి బాగానే చేసుకున్నాడు కానీ ఓజి కి నడిపించిన కథనం లో డోస్ సరిపోలేదు అనిపిస్తుంది కొంతమేర స్లోగా ఓకే రేంజ్ లో కొనసాగుతుంది. సో పవన్ వరకు మినహా మిగతా కథనం మాత్రం ఇంకా బలంగా, గ్రిప్పింగ్ గా డిజైన్ చేసుకోవాల్సింది. ఇక మొత్తంగా చూసినట్టు అయితే ఈ "ఓజి" పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ కి సాలిడ్ ట్రీట్ అందిస్తుంది అని చెప్పాలి. సుజీత్ పవన్ కళ్యాణ్ ని ప్రెజెంట్ చేసిన విధానం క్రేజీ స్టఫ్ ని అందిస్తుంది.

తన బ్యాక్ స్టోరీ కానీ తనపై ఎలివేషన్స్ కానీ యాక్షన్ సీన్స్ గాని ఫ్యాన్స్ కి ఓ రేంజ్ ట్రీట్ అందిస్తాయి. ఈ విషయంలో మాత్రం సుజీత్ సాలిడ్ వర్క్ అందించాడు. ఇక వీటితో పాటుగా థమన్ వర్క్ ఇంకా కెమెరా వర్క్ కూడా సినిమాలో ఇంప్రెస్ చేస్తుంది. కానీ ఎక్కడో ఏదో మిస్ అవుతున్న ఫీల్ ఉంటుంది. ఇది పక్కన పెడితే ఒక స్టైలిష్ అండ్ సాలిడ్ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామా చూడాలి అనుకుంటే 'ఓజి' ట్రీట్ ఇస్తుంది.






## మత్తెక్కించే చూపులతో..




సోషల్ మీడియాలో అప్పుడప్పుడు గ్లామర్ షో చేస్తూ అట్రాక్ట్ చేస్తుంటుంది బ్యూటిఫుల్ అనుపమ పరమేశ్వరన్. తాజాగా చీరలో ఓవైపు నవ్వుతూ, అమయాకంగా చూస్తూనే అన్ని అందాలను చూపించింది. ప్రస్తుతం ఈ పిక్స్ వైరల్ గా మారాయి. సోషల్ మీడియాలో అనుపమ పరమేశ్వరన్ తరచూ తన ఫొటోలు, వీడియోలను సైతం షేర్ చేస్తోంది. అందులోనూ అప్పుడప్పుడూ అందాల విందు చేస్తున్నవి కూడా వదులుతోంది. కొన్ని పద్ధతిగా ఉంటే మరికొన్ని హాట్ క్లీవేజ్ షో చేస్తూ దిగిన ఫొటోలు షేర్ చేస్తోంది. వరుస సినిమాలో ఫుల్ బిజీగా మారిన అనుపమ పరమేశ్వరన్ లేడీ ఒరియెంటెండ్ చిత్రంలో నటించింది. ఆమెతోపాటు భూమిక చావ్లా ప్రధాన పాత్ర పోషించిన బటర్ ఫ్లై చిత్రం నేరుగా డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో 2022 డిసెంబర్ 29న విడుదలైంది. అనుపమ పరమేశ్వరన్ ఫలితాలతో సంబంధం లేకుండా సినిమాల మీద సినిమాలు చేస్తూనే ఉంది. నిత్యం తన అందచందాలతో, అంతకుమించిన అభినయంతో ప్రేక్షకులను, యూత్ ను ఆకట్టుకుంటోంది ఈ సుందరి.

## వచ్చే ఏడాది నుంచి ఇంటర్ లో కొత్త సిలబస్




రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో శుక్రవారం (సెప్టెంబర్ 26) పేరెంట్స్ మీటింగ్ నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ప్రిన్సిపల్స్, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సమావేశం కావాలని తెలిపారు. పేరెంట్ టీచర్ మీటింగ్ లో పిల్లల చదువు, హాజరు, ప్రవర్తనపై చర్చించాలని సూచించారు. తల్లిదండ్రుల నుంచి సూచనలు తీసుకోవాలని పేర్కొన్నారు.నాణ్యమైన విద్య, డ్రాపౌట్స్ తగ్గించేందుకు ప్రతి నెలా ఈ సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య పలు అంశాలపై మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. దసరా సెలవుల తర్వాత విద్యార్థుల హాజరుపై పూర్తిస్థాయిలో దృష్టి సాధించనున్నట్లు చెప్పారు.

## రైల్వే ఉద్యోగులకు 78 రోజుల బోనస్



కేంద్ర ప్రభుత్వం దేశంలో వైద్య విద్య విస్తరణ, లక్షలాది మంది రైల్వే ఉద్యోగుల బోనస్‌కు సంబంధించి కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. దేశంలోని 10.9 లక్షల మంది రైల్వే ఉద్యోగులకు ఉత్పాదక అనుసంధాన పద్ధతిన 78 రోజుల బోనస్‌ను ప్రకటించింది. దసరా దివాళి నేపథ్యంలో రైల్వే ఉద్యోగులకు ఈ మేరకు ప్రయోజనం చేకూరుతుంది. ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన బుధవారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఇక దేశంలో వైద్య విద్య సామర్థం మరింత విస్తరించుకునేలా ఇప్పడున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడికల్ కాలేజీల అప్‌గ్రేడ్ ద్వారా 5000 వరకూ మెడికల్ పిజి సీట్లు పెరుగుతాయి. దేశంలో మెడికల్ పిజి యుజి సీట్ల పెంపుదల పథకం ఫేజ్ 3లో భాగంగా కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని వివరాలను ఆ తరువాత కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు తెలిపారు. విస్తారిత పథకంతో దేశంలో ఇక మొత్తం మీద కొత్తగా 5వేల పిజి సీట్లకు ఆమోదం తెలిపారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం (సిఎస్ఎస్) పరిధిలో 202829 నాటికి వరకూ ఎంబిబిఎస్ సీట్లు పెంచాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. ఇక ప్రతి సీటుకు ఇప్పడున్న వ్యయ పరిమితిని రూ 1.50 కోటిగా ఖరారు చేశారు.

## లారీని ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు..
## 10 మందికి గాయాలు




నిజామాబాద్ జిల్లా డిచ్ పల్లి మండలం సుద్దపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 44 వ జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని ట్రావెల్స్ బస్సు ఢీకొట్టింది. లారీని ఢీకొట్టిన తర్వాత డివైడర్ పైకి ట్రావెల్స్ బస్సు దూసుకెళ్లింది. ఈ సకనమాదం పది మంది గాయడడంతో ఆస్పత్రికి తరలించారు. ప్రమాదం జరిగినప్పుడు బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. నిజామాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు యూ-టర్న్ తీసుకుంటుండగా ఈ ప్రమాదం జరిగింది. స్థానికులు సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

## పాము కోసం పరుపు ఎత్తి చూడగా షాకింగ్ సీన్..
# భార్య బండారం ఎలా బయటపడిందంటే..

భార్యకు తెలీకుండా భర్త.. భర్తకు తెలీకుండా భార్య చేసే పనులు చివరకు వారి సంసారంలో చిచ్చు పెడుతుంటాయి. ఇలాంటి విషయాలను ఎంత దాచాలని చూసినా ఏదో ఒక రోజు బయటపడిపోతుంటాయి. కొన్నిసార్లు భార్యాభర్తలు.. వివాహేతర సంబంధాలు పెట్టుకుని రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోవడం చూస్తుంటాం. ఇలాంటి సంఘటనలకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతుంటాయి. తాజాగా, ఇలాంటి వీడియో ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. పాము దూరిందనే అనుమానంతో మంచంపై పరుపు ఎత్తి చూడగా దాని కింద ప్రియుడు కనిపించాడు. చివరకు ఏం జరిగిందో మీరే చూడండి.. సోషల్ మీడియాలో ఓ వీడియో తెగ వైరల్ అవుతోంది. కొందరు వ్యక్తులు చేతిలో కర్రలు పట్టుకుని హడావుడిగా ఓ ఇంట్లోకి వెళ్లారు. పాము కోసం వెతుకుతున్నట్లుగా ఇంట్లో అటూ, ఇటూ చూశారు. తర్వాత మంచం కింద వెతికేందుకు పరుపును పైకి ఎత్తుతారు. చివరకు పరుపు తీసి చూడగా.. దాని కింద షాకింగ్ సీన్ కనిపించింది. మంచం కింద ఓ వ్యక్తి పడుకుని ఉండడం చూసి అంతా షాక్ అయ్యారు. తర్వాత అతన్ని బయటికి తీసి, వారి చేతిలోని కర్రలతో అతన్ని చితకబాదారు. ఈ ఘటనతో అక్కడ జనం గుమికూడతారు. కొందరు మహిళలు అతన్ని తిడుతూ ఆగ్రహం వ్యక్తం చేస్తుంటారు. వీడియో చూస్తుంటే.. భర్తకు తెలీకుండా తన ప్రియుడిని ఇంటికి పిలుపించుకున్న భార్య.. ఇలా మంచం కింద దాచినట్లు అర్థమవుతోంది. కాగా, ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. 'ఇలాంటి వారి వల్ల సంసారాలు నాశనమవుతున్నాయి'.. అంటూ కొందరు, 'వివాహేతర సంబంధాలు ఎన్నటికీ దాగవు'.. అంటూ మరికొందరు, వివిధ రకాల ఎమోజీలతో ఇంకొందరు కామెంట్లు చేస్తున్నారు. ఈ వీడియో ప్రస్తుతం 3700కి పైగా లైక్‌లు, 1.1 మిలియన్‌కు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.






## సృష్టి ఆసుపత్రి కేసులో ఈడీ ఎంట్రీ

సరోగసి పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిన ఈ కేసులోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రవేశించింది. హైదరాబాద్ పోలీసులు నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ కేసు ఫైల్ చేసింది. సంతానం లేని దంపతుల నుంచి సరోగసి పేరుతో డాక్టర్ నమత్ర భారీగా నగదు వసూలు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో ఆమెను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు. అబార్షన్ కోసం ఆసుపత్రికి వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లల్ని డాక్టర్ నమ్రత కోనుగోలు చేసేవారు. అనంతరం సరోగసి ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్లు ఆధికారులు గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్నంలో ఫెర్టిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసిన డాక్టర్ నమత్ర.. ఏజెంట్ల సాయంతో గర్భస్రావం చేయించుకోవాలని దవాఖానకు వచ్చే పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని ఈ దందా కొనసాగించారు. ఈ నేపథ్యంలో డాక్టర్ నమ్రతను ఈడీ అధికారులు ప్రశ్నించనున్నారు.




## ఐరాసలో నాకు అవమానం జరిగింది..
# సీక్రెట్ సర్వీస్ దర్యాప్తు చేపట్టాలి : ట్రంప్

ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే. ఐక్యరాజ్య సమితికి మంగళవారం సతీమణి మెలానియాతో కలిసి వెళ్లిన ఆయన.. జనరల్ అసెంబ్లీ 80వ సమావేశంలో ప్రసంగించారు. అయితే, జనరల్ అసెంబ్లీలో ప్రసంగించేందుకు వెళ్లే క్రమంలో తనకు ఎదురైన చేదు అనుభవాలపై ట్రంప్ తాజాగా స్పందించారు. ఐరాసలో జరిగిన వరుస సాంకేతిక ప్రమాదాలు ఉద్దేశపూర్వక విధ్వంసక చర్యలని పేర్కొన్నారు. ఈ మేరకు ఆయా ఘటనలపై సీక్రెట్ సర్వీస్ దర్యాప్తు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. ఐరాసలో తనకు అవమానం జరిగిందని పేర్కొన్నారు. ఒక్కసారి కాదు, రెండు సార్లు కాదు.. ఏకంగా మూడు సార్లు దురదృష్టకర ఘటనలు జరిగినట్లు చెప్పారు. ఐరాసలో ప్రసంగించేందుకు వెళ్తుంటే ఎస్కలేటర్ ఆగిపోయిందన్నారు. ఆ తర్వాత టెలిప్రాంప్టర్ పని చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. దాదాపు 15 నిమిషాల తర్వాత అది పనిచేయడం ప్రారంభమైనట్లు చెప్పారు. ఈ మూడు ఘటనలు దురుద్దేశపూర్వకంగానే కనిపిస్తున్నాయన్నారు. ఆయా ఘటనలపై విచారణకు ఆదేశించినట్లు ట్రంప్ తెలిపారు. అయితే, అదే సమయంలో తన ప్రసంగానికి మాత్రం అద్భుతమైన రివ్యూలు వచ్చినట్లు ట్రంప్ వివరించారు.

## మద్యం కుంభకోణం..
# మాజీ సీఎం కుమారుడు అరెస్ట్

మద్యం కుంభకోణం కేసులో ఛత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూపేశ్ బఘేల్ తనయుడు చైతన్య బఘేల్‌ను అవినీతి నిరోధక శాఖ అరెస్టు చేశాయి. ఇదే కేసులో జూలై 18న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ED) ఆయనను అదుపులోకి తీసుకున్నది. దీంతో అప్పటి నుంచి ఆయన జ్యుడీషియల్ కస్టడీలోనే ఉన్నారు. తాజాగా కోర్టు నుంచి ప్రొడక్షన్ వారెంట్ పొందిన ఏసీబీ తమ కస్టడీలోకి తీసుకున్నది. ఆయనతోపాటు మరొక నిందితుడి దీపెన్ చావ్డాను అక్టోబర్ 6 వరకు కోర్టు ఏసీబీ కస్టడీకి అప్పగించింది. గత జనవరిలో నమోదు చేసిన ఈ కేసులో అవినీతి, క్రిమినల్ కోణాలపై ఏసీబీ/ఈఓడబ్ల్యూ దర్యాప్తు కొనసాగిస్తున్నది. ఈ మొత్తం వ్యవహారం రూ. 2,500 కోట్లకు పైగా విలువైనదని ఆరోపణలు ఉన్నాయి. చైతన్య బఘేల్ రూ.1000 కోట్ల విలువైన మద్యం సిండికేట్‌ను నడిపట్లు గుర్తించిమాని ఈడీ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ సిండికేట్‌ను నిర్వహించడానికి దాని సభ్యులకు అప్పటి ఐఏఎస్ అధికారి అనిల్, వ్యాపారవేత్త అన్వర్ ధేబర్ సహకరించించినట్లు ఆరోపించింది. 2019-2022 మధ్య భూపేష్ బఘేల్ అధికారంలో ఉన్నప్పుడు ఈ కుంభకోణం జరిగిందని దర్యాప్తు సంస్థలు ఆరోపిస్తున్నాయి.





## హైకోర్టును ఆశ్రయించిన
# హీరో నాగార్జున

దేశ రాజధాని ఢిల్లీ హైకోర్టును టాలీవుడ్ ప్రముఖ నటుడు, హీరో అక్కినేని నాగార్జున ఆశ్రయించారు. తన అనుమతి లేకుండా.. తన ఫోటోతోపాటు తన పేరును వాడుకోకుండ నిషేధం విధించాలంటూ ఢిల్లీ హైకోర్టులో హీరో నాగార్జున పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను గురువారం జస్టిస్ తేజస్ కారియా విచారించారు. పర్సనాల్టీ రైట్స్ కోసం గతంలో బాలీవుడ్ హీరోహీరోయిన్లు అమితాబ్ బచ్చన్, ఐశ్వర్య, అభిషేక్ బచ్చన్, అనిల్ కపూర్ తదితరులు ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. సినీనటుల అనుమతి లేకుండా వారి పేరును వాడుకోవద్దంటూ గతంలో ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హీరో నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.



## యాదగిరిగుట్టకు తీసుకెళ్లి బాలికలపై అత్యాచారం

అల్వాల్ చెందిన ముగ్గురు బాలికలను విహార యాత్ర పేరుతో యాదగిరిగుట్టకు తీసుకెళ్లి వాళ్లపై ముగ్గురు అత్యాచారం చేశారు. ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _. 20న పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఉన్నాయని తల్లిదండ్రులకు తొమ్మిదో తరగతి చదువుతున్న ముగ్గురు బాలికలు చెప్పి బయటకు వెళ్లారు. తార్నాకకు చెందిన గండికోట మధు(19) జిహెచ్ఎంసిలో ఒప్పంద కార్మికుడుగా పని చేస్తున్నాడు. ముగ్గురు బాలికలతో మధుకు పరిచయం ఉండడంతో మాయమాటలు చెప్పి హోటల్‌కు తీసుకెళ్లి తన స్నేహితుడు అరవింద్(22), ఈసం నీరజ్(21)లను పరిచయం చేసిన అందరూ కలిసి భోజనం చేశారు. విహారయాత్రకు యాదగిరిగుట్టకు వెళ్దామని వారిని తీసుకెళ్లారు. అక్కడి వెళ్లిన తరువాత మూడు వేర్వేరు రూమ్‌లు బుక్ చేసి వారిపై అత్యాచారం చేశారు. అనంతరం తార్నాకలో వారిని వదిలిపెట్టి వెళ్లిపోయారు. తమపై జరిగిన విషయం బాలికలు తల్లిదండ్రులకు చెప్పడంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో వారు ఫిర్యాదు చేశారు. పోలీసులు పోక్సో యాక్టు కింద కేసు నమోదు చేసి ముగ్గురితో పాటు రూమ్ అద్దెకు ఇచ్చిన సోమేశ్‌ను కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



## అందాలతో పిచ్చెక్కిస్తున్న రుహానీ

మోడల్ గా కెరీర్ ను స్టార్ట్ చేసిన రుహానీ శర్మ చిలసౌ అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. తర్వాత పలు సినిమాల్లో నటించినప్పటికీ రుహానీకి స్టార్ స్టేటస్ అయితే దక్కలేదు. కెరీర్ పరంగా ఎలా ఉన్నా సోషల్ మీడియలో యాక్టివ్ గా ఉంటూ ఫాలోవర్లకు టచ్ లో ఉండే రుహానీ ఎప్పటికప్పుడు తన అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఉంటారు. తాజాగా రుహానీ వైట్ కలర్ ప్రింటెడ్ టీ షర్ట్, డెనిమ్ జీన్స్ ధరించి నడుము, నాభి అందాలు ఎలివేట్ అయ్యేలా దిగిన ఫోటోలు నెటిజన్లకు ఊపిరాడనీయకుండా చేస్తున్నాయి. తన అందాలను ఆరబోస్తూ రుహానీ ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ కు యూత్ పిచ్చోళ్లైపోయి ఆ ఫోటోలను తెగ వైరల్ చేస్తున్నారు.

## రైలు పైనుంచి బాలిస్టిక్ మిస్సైల్ ప్రయోగం అద్భుతం



రైలు పైనుంచి బాలిస్టిక్ క్షిపణిని ప్రయోగించడంతో ఆయుధ శక్తిలో భారత్ ముందుకెళ్తోంది. అణు సామర్థం ఉన్న అగ్రిప్రైమ్ మిస్సెల్‌ను రైలు పైనుంచి ప్రయోగించామని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఆయన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. అతి తక్కువ సమయంలో అవసరమైన ప్రదేశానికి రైలు ఆధారిత మొబైల్ లాంచ్ చేయడం గొప్ప విషయమని డిఆర్‌డిఓను రాజ్ నాథ్ సింగ్ ప్రశంసించారు. రైలు నెట్ వర్క్ సాయం లేకుండా దేశంలో ఎక్కడి నుంచైనా ఎక్కడికైనా తీసుకెళ్లడంతో పాటు శత్రువు కంటపడకుండా ప్రయోగించవచ్చని తెలియజేశారు. అగ్నిప్రైమ్ మిస్సెల్‌లో అత్యాధునిక ఫీచర్లు ఉండడంతో పాటు రక్షణ శాఖకు అదనపు బలంగా ఉంటుందని డిఆర్‌డిఓ వెల్లడించింది. ఈ క్షిపణినికి కెనిస్టర్ డిజైన్ ఉండడంతో తేలికగా ఎక్కడి నుంచి ఎక్కడికైనా రవాణా చేసుకోవడానికి సులభంగా ఉంటుంది. ఈ మిస్సెల్ తో జిపిఎస్, నావిక్ శాటిలైట్ నేవిగేషన్లకు కూడా వాడుకోవచ్చు. ఈ క్షిపణిలో రింగ్ లేజర్ గైరో ఉండడంతో ఇనర్షల్ నేవిగేషన్, మైక్రో ఇనర్షల్ నేవిగేషన్ సిస్టమ్‌లను అమర్చారు. పలు టెస్టుల్లో ఈ మిస్సైల్ తన సామర్థ్యాన్ని నిరూపించుకుంది.